VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

పంపుటి 24 సంచిక 207 | విజయవాడ 4—11—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-00
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

పోర్చుగల్‌కు పూర్తి సహకారం

కర్ఫాల్‌కు పొడ్గోర్ని హామీ

మాస్కో, నవంబరు 3

పోర్చుగల్ ఆర్థిక సమస్యల పరిష్కారానికి అన్ని రకాల సహాయం అందించేందుకు సోవియట్ అధ్యక్షుడు పొడ్గోర్ని హామీ యిచ్చారని టాస్ తెలిపింది. పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్గ సభ్యుడైన అల్వారో కన్హాల్ నాయకత్వాన వచ్చిన ప్రతినిధి వర్గంతో క్రెమ్లిన్‌లో పొడ్గోర్ని తర్చలు జరిపారు. అక్టోబరు 29 నుండి వేటి వరకూ కన్హాల్ ప్రభృతులు ఇక్కడ వర్యటించారు.

ఇదీ లోకం

"ఇలాంటివి పుట్టుకొనే అలవాటు లేదనుకోకండి, అయినా, మీరిస్తున్నారు గాబట్టి పుచ్చుకోవడం నా ధర్మం"

దాళ్వా పంట అధికోత్పత్తికి కృషి

విజయవాడ, నవంబరు 3

స్థానిక పటా కలెక్టర్ కార్యాలయంలో అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాగార్జున సాగర్‌లో వున్న జలాలను పూర్తిగా వినియోగించుకొని దాళ్వా పంటలో అధికోత్పత్తి సాధించేందుకు అన్ని విధాల కృషి జేయవలసిందిగా ప్రభుత్వం రాష్ట్రానికి, అదేశించాడు తన పర్యటనలో రాష్ట్రానికి మరింతగా ఎరువుల సరఫరా చేయవలసిన అవసరతను కేంద్రం గుర్తించిందని, ఎరువులకు ఎట్టి లోటూ ఉండదని అయన హామీ యిచ్చారు

ఎరువుల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె కోటయ్యరావు అధ్యక్షత వహిస్తూ కలెక్టర్లు ఎప్పుడు కార్యక్రమాలు అమలును శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మార్పులను సూచించాలని కోరాడు

నల్గొండ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ కుమారస్వామిరెడ్డి, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్, గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ నారాయణ్, తమ అనుభవాలను, కృషిని వివరించారు

తొలుత వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు

వ్యవసాయశాఖ డైరక్టరు శ్రీ వీరరాఘవన్ కృతజ్ఞతలు తెలియ చేసారు

రహదారుల మంత్రి శ్రీ తమనోజు వెంకట్రావు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావులు సమావేశానికి హాజరైన వారిలో వున్నారు.

జగజీవన్‌రాం రోమ్ పయనం

న్యూఢిల్లీ, నవంబర్ 3

రోమ్‌లో జరిగే ప్రపంచ ఆహార మహాసభలో పాల్గొనడానికై వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం గత రాత్రి బయలుదేరి వెళ్ళారు

మితవాదకుట్రలకువ్యతిరేకంగా ఢిల్లీలో బ్రహ్మాండమైనప్రదర్శన

కాంగ్రెసు - కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన

న్యూఢిల్లీ, నవంబరు 3

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనే మితవాద అభివృద్ధి నిరోధక కుట్రలకు వ్యతిరేకంగా కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన నేడిక్కడ వేలాది మందితో బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో వందలాది వంబ్యలో రిక్షాలు, ఆటో రిక్షాలు టాంగాలు, పార్లీ స్కూటర్లు జాట్ వెనుక రెండు పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల జెండాల జేబూని దిక్కులు పిక్కటిల్లే నినాదాలుచేస్తూ ముందుకు సాగారు.

"ఫాసిజం నశించాలి" ఢిల్లీలో బందోబస్తు జరగదని జయప్రకాశ్‌తో చెప్పండి", కానున్న సభల రద్దుకుఅనుమతించకూడదు అని ప్రదర్శకులు నినాదాలుచేశారు

పాత ఢిల్లీప్రధానవీధులలో మూడుగంటల ప్రదర్శన అనంతరం పూరేగింపు గాంధీ సైదాన్‌కు చేరుకున్నది

శపథం

అక్కడ జరిగిన బహిరంగసభలో మితవాద అభివృద్ధి విరోధక కుట్రలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించాలని శపథం తీసుకొనటం జరిగింది.

జయప్రకాశ్‌నారాయణ్ ఉద్యమానికి కొద్దాటుగా రేపు ఢిల్లీలో బందోబస్తు నిర్వహించాలనే జనసంఘ్ రచితర పార్టీల ప్రయత్నాలకు వ్యతిరేకంగా ప్రజా విప్రాయాన్ని సమీకరించేందుకు ఈరోజు ప్రదర్శన, కార్నొరేషన్ జనసంఘ్ సభ్యులున్నారు. కనిపించకుండా వున్న మరికొంతమంది జనసంఘ్ నాయకుల కొరకు పోలీసులు వెదుకుతున్నారు

ముందు జాగ్రత్త చర్యల దృష్ట్యా తమ అరెస్టులు జరిగినట్లు తెలియవచ్చింది. నగరంలో మరో 600 మంది సంఘ నిర్బంధాలను కూడా పోలీసులు అరెస్టుచేశారు

ఢిల్లీ యూనివర్శిటీ మూత

రేపటి బంద్ దృష్ట్యా ఢిల్లీ యూనివర్శిటీని కాలేజీలను మూసివేశారు.

రేపు జరగవలసిన పరీక్షలను కూడ వాయిదా వేసినట్లు, పరీక్షలు తిరిగి జరిగే తేదీ తర్వాత ప్రకటించడం జరుగుతుందని యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు

అయితే యూనివర్శిటీ కార్యాలయాలు రేపు పనిచేస్తాయి

వానాజీ దేశ్‌ముఖ్ పాట్నా పయనం

బీహార్ ప్రభుత్వం మూడు రోజుల క్రితం అనిల భారత జనసంఘ్ నాయకులు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్‌పై విధించిన బహిష్కరణ పుత్తర్వులను ధిక్కరించి పాట్నాలో ప్రవేశించడానికై శ్రీ దేశ్‌ముఖ్ నేడు ఢిల్లీ నుండి పాట్నాకు విమానంలో బయలు దేరి వెళ్ళారు

అయన పాట్నాలో జాతీయ సభ జరపనున్నారు. ముందు మంత్రుల నివాస గృహాలముందు జరిగే మెమో కార్యక్రమంలో పాల్గొంటారని జనసంఘ్ కార్యాలయం ప్రకటించింది

మితవాద కుట్రల ప్రతిఘటన దినం

జగ్గయ్యపేటలో

జగ్గయ్యపేట, నవంబర్ 3

మితవాద కుట్రల ప్రతిఘటన దినం సమిన్న జగ్గయ్యపేటలో పాటించారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశానికి జాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జానిరెడ్డి విశ్వనాథం అధ్యక్షత వహించారు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ నరేంద్రకుమార్‌లు మాట్లాడారు

తిరువూరులో

భారత కమ్యూనిస్టుపార్టీ పిలుపు మేరకు నిన్న తిరువూరులో మితవాద కుట్రల ప్రతిఘటన దినాన్ని పాటించారు ఈ సందర్భంగా పాయంత్రం 7 గంటలకు శ్రీ గంగాధరరావు అధ్యక్షతన సభ జరిగింది

సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఎ బోదాయన మీహారులో జయప్రకాశ్ నారాయణ నాయకత్వానజరుగుతున్న విప్లవ ప్రతిఘటన ఉద్యమాన్ని గురించి వివరించారు.

ఒకే రకమైన వేతన స్కేళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 3

ఉద్యోగులక అందరకు, సహేతుకమైన ఒకేరకమైన వేతనస్కేళ్లు రూపొందించే కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం కేంద్రప్రభుత్వ రంగంలోని వివిధ సంస్థల నిర్వహించే వేతనవ్యవస్థలను నిశితంగా పరిశీలిస్తున్నదని అధికార వర్గాలు వెల్లడించాయి.

కార్మిక మంత్రిత్వశాఖ చెందిన వేతన విభాగం ఇటీవల 130 ప్రభుత్వరంగ సంస్థలకు ప్రశ్నావళి పత్రం పంపింది అందులో 70 సంస్థలు జవాబులే సమాధానాలు కూడ పంపాయి

సాధ్యమైనంత త్వరలో సమాధానాలు పంపకపోయిందిగా మిగిలిన సంస్థలకు కూడా విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆ వర్గాలు వెల్లడించాయి

ఏయే సంస్థల ఉద్యోగులకు చెల్లిస్తున్న మూల వేతనం కరువుభత్యం, కాంపెన్సేటరీ సిటీ అలవెన్సు ఇంటి అద్దె, రవాణా, బోనస్, ఓవర్ టైమ్ వగైరా అంశాలపై వేతన విభాగం సమాచారం సేకరించింది

ఈ వివరాలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వరంగ ఉద్యోగుల వేతనాల్లోని వ్యత్యాసాలను అంతనా పేస్తారు.

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు వాయిదా?

హైదరాబాద్, నవంబర్ 3

రాష్ట్రంలో డిసెంబరులో జరపతలపెట్టిన మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అనిశ్చిత వర్గాలద్వారా తెలుస్తోంది

ఓటర్ల జాబితాల తయారీ వార్డుల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ఇంకా పూర్తి కానందువల్ల ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈ వర్గాలు తెలిపాయి

తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరపాలనే విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తున్నది

ప్రధానితో పి. వి. భేటీ

న్యూఢిల్లీ నవంబరు 3

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేడిక్కడ ప్రధాన మంత్రితో కలుసుకుని చర్చలు జరిపారు

బడా వ్యాపారులకు ప్రభుత్వంలోంగుబాటు

పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విమర్శ

కలకత్తా నవంబరు 3

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఆహార విధానం గత ఏడాదికంటే ఈ ఏడాది మరింత దిగజారిందనీ బడా ఉత్పత్తిదార్లూ, వ్యాపార్లూ నియ్యంమిల్లు ఓనర్లకు ఏగ్గు లేకుండా ప్రభుత్వం లొంగిపోయిందనీ కమ్యూనిస్టుపార్టీ విమర్శించింది

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుసమితి కార్యవర్గం నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో ఇలా తెలిపింది:

అక్టోబరు 21 న ముఖ్య మంత్రి సిద్ధార్థ శంకర్ రే లాంఛనప్రాయంగా మూడవ ఆహార విధానాన్ని ప్రకటించారు నియ్యం మిల్లులు దంపుడు యంత్రాలు, ఉత్పత్తిదార్లపై తెచ్చి ద్వారా 5 లక్షలటన్నుల నియ్యం సేకరించి అన్నది ఈవిధానం లక్ష్యంగా చెప్పారు గత ఏడాది ఆహారం దొంగ నిల్వదార్లు, అధిక లాభార్థ సరఫరా చేయట్లేకో పోయింది పరిణంగా అధిక ధరలు, అకలి దాపులుతూలాడ శక్తివంతమైన సంపన్న విధానానికై కమ్యూనిస్టుపార్టీ సూచించింది దొంగ నిల్వదార్లను తీవ్రంగా శిక్షించాలని చెప్పింది కాని ప్రభుత్వం పెడచెవిని పెట్టింది ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనానికి ఈవిధానంకూడా నిరాకరించింది. నాలుగైదు ఎకరాలున్న చిన్నరైతుమీదకూడా లెవీ విధించింది తద్వారా బడాభూస్వాములనుండి లెవీ వసూలుచేసేందుకు పేదరైతాంగంపై భారం నెట్టింది.

నియ్యంమిల్లుల ఉత్పత్తిలో 50 శాతాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చేసిన నిర్ణయం శేషం ధరలను పెంచుతుంది. పైగా ప్రభుత్వానికి నియ్యం అమ్మే చిన్న రైతులకు బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించింది

ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనానికై రామ పక్ష ప్రజాతంత్ర శక్తులూ, పార్టీలూ, నిజాయితీ గల కాంగ్రెస్ వారూ ముందుకు రావాలని ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చింది.

కలకత్తాలో ప్రదర్శన

దేశవ్యాపిత మితవాద విద్రోహ వ్యతిరేక దినం సందర్భంగా కలకత్తాలో పెద్ద ప్రదర్శన జరిగింది

ఆ రోజు రాష్ట్రమంతటా ప్రదార దళాల ప్రయాణం వీధి మొగద సభలు జరిగాయి

కలకత్తా ప్రధాన వీధులగుండా ప్రదర్శన సాగింది సి ఐ ఐ కైలాశ్ జయప్రకాశ్," "బీహార్ జోహార్" "ప్రజాస్వామ్యం జాసికోరు కె సి కుట్ర భగ్నం చేస్తున్న బీహార్ ప్రజలకు రెడ్ సెల్యూట్" పార్టీ రహిత ప్రజాస్వామ్యం - పాసిజానికి నాంది అని కార్మికులు విద్యార్థులు రైతు కూలీలు ఉద్యోగులు, కవులు, రచయితలు, యువకులు నినాదాలిచ్చారు

తర్వాత మహీద్ మినార్ మైదాన్‌లో జరిగిన సభలో పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా జాతీయ సమితి సభ్యులు శ్రీమతి రేణూచక్రవర్తి కలకత్తా జిల్లా సమితి కార్యదర్శులు, గౌడ్ గోస్వామి ప్రసంగించారు

చర్చలు విఫలమైతే విప్లవం అనివార్యం

—షేక్ అబ్దుల్లా

శ్రీనగర్ నవంబర్ 3

కాశ్మీర్‌పై కాశ్మీరు జరుపుతున్న ఢిల్లీ చర్చలు విఫలమైతే విప్లవం అనివార్యం కావచ్చునని షేక్ అబ్దుల్లా అన్నారు

1953 లో తనను అధికారంనుండి తొలగించినపుడు రద్దుచేయబడిన హక్కులు పునరుద్ధరిస్తే ఎరిపాలన బాధ్యత స్వీకరించగలనన్నారు. తగిన జ్ఞాగాలకు తమ కాళ్ళపై కాము నిలబడేందుకూ ప్రజలు సిద్ధం కావాలన్నారు ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారత్ ముందు చేతులు చాచి బిక్షమెత్తుకో లేనన్నారు

అనిశ్చితిని అంతంచేసి నిజమైన ప్రజాస్వామ్యం తీసుకు వచ్చేందుకు యత్నించి విఫలమైన జయప్రకాశ్ ఇప్పుడు సంపూర్ణ సంక్రాంతి చేపట్టారని చెప్పారు

గౌరవ ప్రదమైన పరిష్కారానికై గత రెండున్నర ఏళ్ళుగా కేంద్రానికి సత్ప్రవర్తించేందుకు కాశ్మీరు, సహకరిస్తూ, యత్నిస్తున్నామనీ, ఈ యత్నాలు విఫలమైతే "కొత్త కార్యక్రమం" ప్రకటిస్తానని అన్నారు.

నూనె ధర తగ్గింపుకై ఇరాన్‌రాజు యత్నం

టెహరాన్ నవంబరు 3

గాసోలీన్ ధరలు తగ్గనిదిగా మోనికి ఒకేరకమయిన ధరలను నిర్ణయించాలని భావిస్తున్నట్లు ఇరాన్‌రాజు షా చెప్పారు.

అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్‌తో చర్చల అనంతరం అయన నిన్న ఈ ప్రకటన చేశారు.

తిరువూరులో శ్రీ వెంకయ్యనిరవధిక నిరాహారదీక్ష

తిరువూరు, నవంబర్ 3

ఆర్ టి సి కార్మికుల అవసరాలకు సమస్యల పరిష్కారానికై ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా డ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీ ఎనుపులేటి వెంకయ్య తిరువూరు డిపో ఎదుట వేటినుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు

కింది కోర్కెలను అధికార్లు అంగీకరించాలని శ్రీ వెంకయ్య డిమాండ్ చేస్తున్నారు,

క్రమశిక్షణాచిహ్నంగల అమలుచేయాలి అధికార పరిధిమించిన తర్యలకు స్వస్తి చెప్పాలి డ్యూటీదార్లుతో అవసరమైతే నిబంధనలు నాగానాలు, సర్వీసుల నిర్వహణ పరిస్థితులు మెరుగుపరచాలి గేట్ పాస్ పద్ధతి ప్రవేశపెట్టాలి రూటులారీగా క్రేటు అమలుచేయాలి ఆర్ టి ఆర్ సి నిర్వహణ తీరు క్రమబద్ధంచేయాలి.

సాలూరులో 600 మంది కార్మికుల ప్రదర్శన

రిలే నిరాహారదీక్షలు

సాలూరు, నవంబర్ 3

అధిక వేతనాలకై వివిధ ట్రేడ్ యూనియన్లకు చెందిన 600 మంది నేడిక్కడ ప్రదర్శన జరిపారు

డ్రైవర్ కొయ్యన రాములకు నష్ట పరిహారంపై కోర్టు తీర్పు అమలు జరపకపోవడానికి నిరసనగానూ, వేతనాల పెంపుకోసం నేడు ఐదుగురు నిరాహారదీక్ష జరిపారు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయి

నేటి ప్రదర్శనకు శ్రీ బొర్రా వెంకటరావు నాయకత్వం వహించారు. ప్రదర్శన అనంతరం దీక్షాంశాల పత్రం తహసీల్దారుకు సమర్పించబడింది.

వ్యవసాయ కార్మికుల సమ్మె

ఆలమూరు, నవంబరు 2

వేతనాల పెంపు కోరుతూ తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం జాలూకాలోని గంగవరం, సత్యవాడ తామరపల్లి పామర్రు, బాకపిన్న గ్రామాల్లో వ్యవసాయ కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె చేశారు

అయితే గంగవరం, సత్యవాడ తామరపల్లి గ్రామ రైతులు శ్రీ పురుష కార్మికులకు రు 11 లు గాని 16 శ్లు ధాన్యంగాని యివ్వడానికి అంగీకరించడంతో సమ్మె పరిష్కారమయింది.

జాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీయం సత్తిరాజు వ్యవసాయకార్మిక సంఘం కార్మికులు పై మూడు గ్రామాల్లో విజయాన్ని సాధించారు

మిగతా రెండు గ్రామాల్లో సమ్మె కొనసాగుతున్నది

కీసింగర్ రేపే కైరోకాత

కైరో, నవంబరు 3

అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ మంగళవారం ఇక్కడికి రానున్నారని తుజిష్టు ప్రకటించింది.

నిక్సన్ పరిస్థితి విషమం

లాంగ్‌బీచ్, (కాలిఫోర్నియా) నవంబర్ 3

అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్‌నిక్సన్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగా వున్నదని డాక్టర్లు తెలిపారు

రక్తం కారకుండా, తిరిగి రక్తం కదుము కట్టకుండ చేసేందుకు డాక్టర్లు ప్రయత్నిస్తున్నారు

నిక్సన్ పరిస్థితి నిన్న కొంత మెరుగయిందని అయితే ప్రమాద పరిస్థితి ఇంకా దాటిపోలేదని డాక్టర్లు అన్నారు.

ఫోర్డ్ పరామర్శ

లాంగ్‌బీచ్ నవంబర్ 3

అధ్యక్షుడు పోర్డు నిన్న అనుకోకుండా హఠాత్తుగా మాజీ అధ్యక్షుడు నిక్సన్‌ను పరామర్శించారు.

సారాయిపారి ఇంటిపై దాడి

విశాఖపట్నం నవంబరు 3

మునగపాకగ్రామం, అనకాపల్లి పట్టణంలోని ఒక వైన్ వ్యాపారికిచెందిన వ్యాపార సంస్థపైన ఇంటిపైన పోలీసులునిన్న చేసిన దాడిలో కొన్ని సారాసీసాలు రు 4 లక్షలకు దొంగఖాతాల పుస్తకాలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు

ఆ దొంగ ఖాతా పుస్తకాలు మునగపాకలోని ఒక గోదాంలోనూ లైసెన్సులేని సారా సీసాలు ఇంటిలోనూ దొరికాయని పోలీసు అధికారులు చెప్పారు

ఈ సందర్భంలో పావు యజమాని శ్రీ చినవెంకట పోలినాయుడు, ఆయన బంధువులు పోలయ్య, నాగేశ్వరరావు మహేశ్వరరావులను అరెస్టుచేసి వారిపై కాంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు.

కడప జిల్లాలో కాల్పులు

హైదరాబాదు, నవంబరు 3

కడపజిల్లా ఇప్పూరు గ్రామంలో ఇటీవల రెండు వర్గాల్లో వర్గాలమధ్య జరిగిన ఘర్షణలో ఒకవర్గం కాల్పులు జరపగా అరుగురికి గాయాలు తగిలాయి

గా యా ల తగిలినవారు గ్రామసర్పంచ్ కరసింహారెడ్డి గ్రూపుకు చెందిన వారనీ కాల్పులు జరిపినవారు గ్రామ మున్సిఫ్ సుబ్బారెడ్డి వర్గానికి చెందిన వారని తెలుస్తున్నది

37 రోజుల వేతనం బోనస్‌గా ఇవ్వాలని డిమాండ్

కలకత్తా రేవు కార్మికులచే

కలకత్తా నవంబరు 3

13 వేల మంది కలకత్తా రేవు కార్మికులకు 37 రోజుల వేతనాన్ని బోనస్ క్రింద చెల్లించకపోతే పని నిలుపుదల చేస్తామని నేడు యూజమాన్యాన్ని హెచ్చరించారు.

రైలు ప్రమాద కారణం

అలహాబాద్, నవంబరు 3

అక్టోబరు 31 న అమృత్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోగీనిప్పంటుకోవడానికి ముగ్గురు స్త్రీలు మూడు సంచుల్లో తీసుకెళ్ళుతున్న సైక్లో పెట్రోలోస్ అని తెలియవచ్చింది.

పోస్టల్ అధికారి ప్రకటన

అమృత్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోగీకి నిప్పంటుకున్న ప్రమాదంలో చాలా తపాలా సంచులు దగ్ధమై పోయాయని ముఖ్యంగా యు. పి, బీహార్, పశ్చిమ బెంగాల్‌కు ఉద్దేశించిన సంచులన్నీ దగ్ధమై పోయాయని యు పి పోస్టుమాస్టర్ జనరల్ నేడొక ప్రకటనలో తెలిపారు.

సియోల్‌లో భవనం దగ్ధం: 88 మంది దుర్మరణం

సియోల్ (దక్షిణకొరియా) నవంబరు 3

సియోల్ డౌన్‌టౌన్‌లో నేటి తెల్లవారుజామున ఏకంతస్తుల భవనం దగ్ధమవడంతో 88 మంది మరణించారు. 40 మంది గాయపడ్డారు.

కొంతమంది మంటలనుండి తప్పించుకోవడానికి పైఅంతస్తులోనుండి క్రిందికి దూకి అక్కడే కన్నుమూసి పోయారు. కొందరు విషపూరిత వాయువు పీల్చడంవల్ల ప్రాణాలు వదిలారని పోలీసులు చెప్పారు.

హోటల్‌లోని అరవ అంతస్తులో పేగ రైట్ ముక్కు పొరపేయడంవల్ల తీవ్రమైన కారణం తీసుకోలేదని ఈ ప్రమాదానికి దారితీసిందని హోటల్ ఉద్యోగి చెప్పాడు

మృతిచెందినవారిలో అత్యధికులు 20 ఏళ్ళ వయస్సున్నవారు. భవనం లోపలి "పైప్ గో - గో క్లబ్"లో వారున్నారు ఈ భవనంలో అనేక గిడ్డంగులు, వ్యాపార సంస్థలు హోటళ్ళు రెండు నైట్ క్లబ్బులు ఉన్నాయి.

భవనంలో జరిగిన పేడిమిత్తల్ల సహాయ కార్యక్రమాలు నివేదమయ్యాయి. ఈ భవనానికి నిప్పంటుకోవడం ఇది రెండవ సారి 1972 ప్రమాదంలో 6 గురు మరణించగా 100 మంది గాయపడ్డారు.

బీహార్‌లో గట్టి భద్రతా చర్యలు

పాట్నా, నవంబరు 3

శ్రీ జయప్రకాశ్ పిలుపు మేరకు రేపు జరగనున్న ప్రదర్శనలు, ఘెరావ్ దృష్ట్యా బీహార్ రాష్ట్రమంతటా గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు.

పాట్నా నగరంలో అణువు నందార సాయుధ పోలీసు బృందాలను సిద్ధంచేశారు.

మొత్తం నగరాన్ని 10 గస్తీ మండలాలుగా విభజించారు ప్రతి మండలంలోనూ సాయుధ దళాలకు వారికి అదేశాలివ్వడానికి సీనియర్ ఆఫీసర్లను నియమించారు

అన్ని పోలీసు స్టేషన్లవద్ద మేజిస్ట్రేట్లను సాయుధ దళాలను సిద్ధంగా వుంచారు

గంగానదిపై కూడా నేటి నుంచే గస్తీ కార్యక్రమాలు ఉధృతం చేశామని సీనియర్ అధికారి ఒకరు అన్నారు

వాస్తవాధీన ఆఫీసులవద్ద, కేంద్ర ప్రభుత్వ భవనాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు రాష్ట్రప్రభుత్వ ఆఫీసులు, నివాసాలయాలు మంత్రులు లెజిస్లేటర్లు ఉన్న నివాసగృహాలవద్ద గట్టిపోలీసు పహరాన్ని నిర్మించారు వీటికి తోడుగా ఆనేక కేంద్రాల నద్ద క్షణాలమీద రంగంలోకి దూకడానికి సిద్ధంగావుండే పోలీసుదళాలనుసిద్ధంగాచేశారు

పాట్నాలోని పోలీసు కంట్రోల్‌రూమ్ రేపు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తుందని ఆ అధికారి అన్నారు

ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా నవంబరు 3

ఎటువంటి పరిస్థితులలోను ప్రభుత్వ కార్యక్రమాలు దెబ్బతినకూడదని, అందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనటం జరిగిందని బీహార్ ముఖ్యమంత్రి శ్రీఅబ్దుల్ గఫూర్ నేడిక్కడ అన్నారు

రేపు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఏమి చేస్తారో నాకు తెలియదు అయితే ప్రభుత్వ పని నిలిచిపోయేందుకు అనుమతించను అని శ్రీ గఫూర్ స్పష్టంచేశారు

శాంతియుత ప్రదర్శన చేసే హక్కును ఎలా నిరాకరించగలరు అని విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ 'రేపటి ప్రదర్శన మామూలుగా జరిగే సాధారణ ప్రదర్శన కాదు ప్రదర్శకులు నినాదాలు చేసుకుంటూ వచ్చి కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేసి తిరిగి వెళ్ళే సాధారణప్రదర్శనకాదు.రేపటిది, మొత్తం ప్రభుత్వ కార్యకలాపాలన్నింటిని ప్రతిష్టంభనచేయాలని మంత్రుల కాపన సభ్యుల ఇండ్లను ఘెరావ్ చేయాలని-భావిస్తున్నారు అటువంటి పత్రికలను కట్టుబడ్డ ప్రభుత్వ మేదీ లొంగదు అని అన్నారు

పాట్నాలో 144 సెక్షన్ క్రింద రక్షణ నిబంధనల క్రింద జారీ చేసిన ఉత్తర్వుల ఉల్లంఘనకు అనుమతివ్వరాదని ప్రభుత్వం అదేశాలను ఉంచిందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిని తీవ్రంగా శిక్షించటం జరుగుతుందని హెచ్చరించే కరపత్రాలను నగరంలో పంపిణీ చేయటంజరిగింది.

గత మూడురోజులుగా శాంతి భద్రతకు భంగం కలిగిస్తారనే అనుమానంపై రాష్ట్రమంతటా 1100 మందిని కస్టడీలోకి తీసుకొనటం జరిగింది

జయప్రకాశ్ పర్యటన

రేపటి కార్యక్రమాల సందర్భంగా శ్రీ జయప్రకాశ్ నగరంలో పర్యటించి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఎం.ఎల్.ఏ. రాజీనామా

పాట్నా నవంబరు 3

బీహార్ ఎస్ ఎస్ పి సభ్యుడు శ్రీ గణేంద్ర ప్రసాద్ హిమాంశు నిన్న తమ శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు

రాష్ట్రంలో శాసనసభ్యత్వానికు రాజీనామా చేసిన వారి సంఖ్య 36 కు పెరిగింది.

గోదావరి రైలురోడ్డు బ్రిడ్జికి ప్రారంభం

రాష్ట్రపతి చే

కాకినాడ నవంబరు 3

ఈ నెల 20 వ తేదీన గోదావరిపై రైలు రోడ్డు బ్రిడ్జికి రాష్ట్రపతి శ్రీ వరాహగిరి అహ్మద్ ప్రారంభోత్సవం చేయనున్నారని జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్ రంగాచారి చెప్పారు

మొదట రాజమండ్రి నుండి కొవ్వూరుకు కారులోను, అక్కడి నుండి రాజమండ్రికి రైలులో తిరిగి వస్తారు

రాష్ట్రంలో తాలూకాబోర్డుల పునరుద్ధరణ; పంచాయతీరాజ్ మంత్రి వెల్లడి

విజయవాడ నవంబరు 3

తాలూకాసీను సమితి అధికారులను ఒకే అధ్యక్షుని పర్యవేక్షణక్రిందకు తెచ్చేందుకు గాను పాతతాలూకా బోర్డులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణదాసు నేడు చెప్పారు

గన్నవరం పంచాయతి సమితి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ గత 15 సంవత్సరాలుగా గన్నవరం ప్రాంతం అభివృద్ధికి సమితి అధ్యక్షులు డాక్టర్ డి సి. యార్ రాయుడు చేసిన కృషిని ప్రశంసించారు

ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదార్లు ఇచ్చిన మెమొరాండాలకి పాడి పరిశ్రమ శాఖమంత్రి శ్రీ యస్ వెంకట్రామ రెడ్డి సమాధానమిస్తూ పాల సేకరణను ప్రభుత్వంతగ్గించకన్నారు

అంతకు ముందు వీరవల్లి గ్రామంవద్ద రక్షిత నీటి పథకాన్ని శ్రీ లక్ష్మణ దాసు శంకుస్థాపనచేస్తూ రాష్ట్ర మంతటా మంచినీటి సమస్యను ఒక్క సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుంది దన్నారు.

పార్థసారథితో షేక్ అబ్దుల్లాచర్చలు

శ్రీనగర్ నవంబరు 3

ప్రధాని దూత శ్రీ పార్థసారథితో షేక్ అబ్దుల్లా నేటి ఉదయం ఇక్కడ గంటసేపు చర్చించారు.

తిరువూరులో

తిరువూరు నవంబరు 3

ఆర్ టి సి కార్మికుల అవసరాలకు సమస్యల పరిష్కారానికై ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా డ్రాంచి సహాయ కార్యదర్శి శ్రీ ఎనుపులేటి వెంకయ్య తిరువూరు డిపో ఎదుట నేటినుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు

కింది కోర్కెలను అధికార్లు అంగీకరించాలని శ్రీ వెంకయ్య డిమాండ్ చేస్తున్నారు,

క్రమశిక్షణాచిహ్నంగల అమలుచేయాలి అధికార పరిధిమించిన తర్యలకు స్వస్తి చెప్పాలి డ్యూటీదార్లుతో అవసరమైతే నిబంధనలు నాగానాలు, సర్వీసుల నిర్వహణ పరిస్థితులు మెరుగుపరచాలి గేట్ పాస్ పద్ధతి ప్రవేశపెట్టాలి రూటులారీగా క్రేటు అమలుచేయాలి ఆర్ టి ఆర్ సి నిర్వహణ తీరు క్రమబద్ధంచేయాలి.

సారాయిపారి ఇంటిపై దాడి

విశాఖపట్నం నవంబరు 3

మునగపాకగ్రామం, అనకాపల్లి పట్టణంలోని ఒక వైన్ వ్యాపారికిచెందిన వ్యాప

విశాలాంధ్ర

1974 నవంబరు 4 సోమవారం

పంచాయతీరాజ్

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల, అనధికారుల సహకారం యిలోధికంగా పొందేఉద్దేశ్యంతో బల్వంత్ రాయ్ మెహతా కమిటీ సిఫార్సులమేరకు పంచాయతీరాజ్ వ్యవస్థను మొదటగా ప్రవేశపెట్టిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. అక్కడ్యాలు ఎంతమంచివైనా అమలుపరచే యంత్రాంగంలో ఆ లక్ష్యశుద్ధి కొరవడినప్పుడు ఎంతటి ఆదర్శ ప్రయత్నమైనా ఆచరణలో ఎంతఅభాసుగా తయారవుతుందో అనేదానికి మన రాష్ట్రంలో పదిహేనేళ్ళుగా అమలుజరుగుతోన్న వికేంద్రీకరణ వ్యవస్థ వికృతరూపమే ఒక ప్రబల నిదర్శనం.

బ్లాక్, తాలూకా, జిల్లా స్థాయిల్లో పరస్పరం సహకార సద్భావాలతో అభివృద్ధి కార్యక్రమాల అమలులో కృషిచేయవలసిన రెవెన్యూయేతర సాంప్రదాయక పరిపాలనా విభాగాలకు, కొత్తగా ఏర్పడ్డ పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాల విషయంలో పోటా పోటీలతో ద్వంద్వ వ్యవస్థ తాలూకు అరాచకం మొదలైంది. కొత్తగా వచ్చిన పంచాయతీరాజ్ పెత్తందార్లు, పరిపాలనా వ్యవస్థకు ప్రజలను దూరంగా వుంచడమే ఉత్తమమన్న శిక్షణ పొందిన పాతకాలపు అధికార్లు ఉభయులూ యిప్పటి అవ్యవస్థకు బాధ్యులే వనర్లకొరత, కార్యక్రమాలను రూపొందించడంలో తగినంత చొరవలేమీ ముఠాబందీ రాజకీయాల విపరీతాట్టహాసం, ఆ వున్న అధికారాల విదక్షణారహిత దుర్వినియోగం. యివన్నీ పంచాయతీరాజ్ వ్యవస్థ మూల లక్ష్యాలకే ఎసరు పెట్టేవిగా తయారైనవన్నది తిరుగులేని వాస్తవం.

వెంగళరావు కమిటీ, యం. టి. రాజు కమిటీ, నరసింహం కమిటీ నివేదికలు ఈ పరిస్థితికి కారణాలను పేర్కొంటూ పంచాయతీరాజ్ వ్యవస్థ సంస్కరణలపై కొన్ని సూచనలిచ్చారు ఇందులో రాజు కమిటీ సిఫార్సులు మటుకూ కొంతవరకు అమలుజరిగి జిల్లాకలెక్టర్లకు విశేషాధికారం స్థానం కల్పించే డెవలప్ మెంట్ బోర్డులు ఏర్పడి కొంతకాలం పని చేశాయి తిరిగి నరసింహం కమిటీ సిఫార్సులు వచ్చాయి ఇలా అరకొర సంస్కరణలతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది.

మిగతా అంశాలన్నిటికన్నా ప్రస్తుతం ఎన్నికల పద్ధతి, రెవెన్యూ పంచాయతీరాజ్ సంస్థలమధ్యవుండే ద్వంద్వ వ్యవస్థ తొలగింపు, వనర్లకల్పనలాంటి బాటిపై అధికంగా ఛర్చజరుగుతోంది వీటిపై అభిప్రాయాలు సేకరణకుగాను పంచాయతీరాజ్ సంస్థల ప్రాంతీయ సదస్సులు జరుగుతున్నాయి ప్రథమంగా విజయవాడలో శనివారంనాడు జరిగిన యిలాంటి సదస్సులో మాటాడుతూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నమితుల ప్రాతిపదికగా తాలూకాల పునర్వ్యవస్థీకరణ విషయమై సూచన చేశారు వాస్తవానికి యిది ఆయన కమిటీ నివేదికలోని ప్రధానమైన సిఫార్సు. అలాగే పంచాయతీ రాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లాంటి సంస్థ ఏర్పాటు విషయమై నరసింహం కమిటీచేసినసిఫార్సుకూడా ముఖ్యమైనదే ప్రాంతీయ సదస్సుల్లో పై నివేదికలపై వెల్లడైన అభిప్రాయాలను గమనంలోకి తీసుకొని అవసరమైన మార్పులు ప్రవేశపెట్టడంలో యిక ఏ మాత్రం ఆలస్యం జరుగదని ఆశిస్తున్నాం.

పరీక్షల్లో తప్పే పద్ధతికి స్వస్తి

విద్యా కేంద్ర బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 3 తమ అవసరాలకు అనుగుణంగా ఢిల్లీ విద్యా కేంద్ర బోర్డు రూపొందించిన నూతన విద్యా విధానం వచ్చే సంవత్సరం నుండి అమలులోకివస్తే ఇక విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులైనారా లేక కాలేదా అనే సమస్య వుండదు

ఎది ప్లస్ రెండు ప్లస్ మూడు అను కొత్త పద్ధతి ఇది ఈ విధాన క్రింద వచ్చే సంవత్సరం 9 వ తరగతిలో ప్రవేశించే విద్యార్థి తన హయ్యర్ సెకండరీ పరీక్షలో తప్పవడం అనేది వుండదు

విద్యార్థులకు పరీక్షలలో మొత్తం మీద కిక్కుగట్టే గ్రేడ్ ఇవ్వరాదని బోర్డు నిర్ణయించింది దీనికి బదులు 'పర్సెంటు' బారిగా అంకెలనేవి జాడుచూపిన ప్రతిభను బట్టి గ్రేడు నిర్ణయించాలని తెలిపింది

ఇల్లాంటి గ్రేడింగ్ పద్ధతిని ప్రవేశపెట్టాలని విద్యా పరిశోధన శిక్షణా వ్యవహారాల జాతీయ సంస్థకి చాలా కాలం క్రితమే సిఫార్సు చేసింది

ఎలిమెంటరీ విద్య కేంద్ర బోర్డు దానిని ఆమోదించిందని ఆ మండలి డైరక్టరు డా॥ రియాస్ అహ్మద్ ఎర్రకలవారికి తెలియచేశారు.

ఈ కొత్త గ్రేడింగ్ పద్ధతి కేంద్ర పాఠశాలలోనూ దేశంలో దాదాపు 400 పాఠశాలలకు వర్తిస్తుంది.

గ్రేడింగ్‌కో ఎడ్యాక్షి ఒక పట్టెడిలో పూర్ గా వున్నట్లు పేర్కొంటే ఆ విద్యార్థి బహిరంగా తనిఖీచేసి ఎతికను సంపాదించుకోవచ్చు అంటే పాత పద్ధతిలో ఆ విద్యార్థి తప్పుంటే అతని ఎడ్యా పురోగతికి ఆటంకం కల్గించకూడదు

ప్రతి విద్యార్థికి గ్రేడ్‌షీట్ ఇవ్వబడుతుంది తుగ్రేడ్‌షీట్ ప్రాతిపదికగా ఉన్నత విద్యకు అర్హత నిర్ణయించడం జరుగుతుంది

ఈ కొత్తవిధానాన్ని కొన్ని రాష్ట్రాలు పూర్తిగా ఆమోదించాయి. మిగతా రాష్ట్రాలు మద్రాసు చేయనున్నారు.

విజయవాడలో రౌడీల గ్యాంగుపై కఠిన చర్యలు

ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ, నవంబరు 3

విజయవాడలో గూండాల గ్యాంగ్‌ను తక్షణంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ జరిగిన కాంగ్రెసు పార్టీ బహిరంగసభలో ప్రకటించారు

పట్టణంలో రెండు మూడు సంవత్సరాలుగా గూండాగ్యాంగ్ పేదలు, ధనికులను పీడిస్తున్నదని, ఆ గ్యాంగ్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు

ఇటీవల జరిగిన హత్య సంఘటనపై ఒకరు సంధించిన ప్రశ్నకు సమాధానంగా పై విధంగా చెప్పారు

పట్టణ అభివృద్ధికి డాక్టర్ కె యస్ రావు చక్కనిది తీసుకువస్తామని ప్రకటించారు పేదలు నివసించే భూములకు రెండు మాసాలలో పట్టాలు యివ్వగలమని చెప్పారు.

జయప్రకాశ్ ఉద్యమం

దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు

జయప్రకాశ్ ఉద్యమాన్ని మన రాష్ట్రానికి వ్యాపింపజేయాలని కొందరు పెద్దలు ప్రయత్నిస్తున్నారని వారి జాబితా సాగదని హెచ్చరించారు

పార్లమెంటు సభ్యులు శ్రీ వి వి రాజా ప్రసంగిస్తూ ధరలు పెరగటానికి దొంగ నిల్వలు కారణమని అన్నారు

సభవుకు మంత్రులు కాసిన సభ్యులు స్థానిక కాంగ్రెసు నాయకులు పాల్గొనలేదు

బిజూ పట్నాయక్ అక్రమ లావాదేవీలు

న్యూఢిల్లీ, నవంబరు 3

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ ఏర్పాటుచేసిన ఒక కొత్త సంస్థ 1973 74 లో రెండు కోట్ల రూపాయల నిధులతో సంపాదించినట్టు తెలియచేసే పత్రాలను ఆదాయపు పన్నుశాఖ అధికారులు శ్రీ బిజూ పట్నాయక్‌కు చెందిన సంస్థలు, యాండ్ల నుండి స్వాధీనం చేసుకున్నారు

విదేశీ సంస్థతో కలసి పెట్రోకెమికల్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేసే పథకానికి సంబంధించిన కాగితాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు

ఉక్కు ఫ్యాక్టరీలో 48 శాతం బడ్జు తరిస్తానని శ్రీపట్నాయక్ అంగీకరించినట్టు పత్రాలలో బయటపడింది అనగా 80 లక్షల పౌండ్లు విదేశీ మారకంలోనే యివ్వటానికి శ్రీ పట్నాయక్ అంగీకరించారు.

ఉక్కుకర్మాగారానికు రు 20 లక్షలవరకు విరాళాలు ముట్టినట్టు శ్రీ బిజూ పట్నాయక్ సంతకంచేసిన రసీదులు ఆయన బంధువుకు లక్ష చెందిన సంస్థలలో దొరికాయి

శ్రీ బిజూపట్నాయక్‌కు సంబంధించిన కళింగ ట్యూబుల కంపెనీ ఒక ప్రముఖ పెద్ద మొత్తంలో విరాళాలిచ్చినట్లు తెలిసే దాక్యుమెంట్లనుకూడా పట్టుకున్నారు అయితే కంపెనీ యజమానులు దీనిని విరాళ రించారు

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రిని, ఆయన లాయర్‌ను అధాయపుపన్ను శాఖవారు ప్రశ్నించారు

కలకత్తా ఢిల్లీలోని శ్రీ బిజూపట్నాయక్‌కు సంబంధించిన సంస్థలపై కూడా దాడులు జరిగాయి ఈ కంపెనీల యజమానులు ప్రకటించిన మత సంబంధమైన ధాదాలా దృష్ట్యా ఈ కంపెనీలో సోదాలు యీ రోజు నిలుపుచేశారు

సోదాలు రేపు ప్రారంభమవుతాయని, రెండు మూడు రోజులపాటు యీ కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారవర్గాలు తెలిపాయి మాజీ ముఖ్యమంత్రి బ్యాంక్ లాకర్లను కూడా తనిఖీచేయటం జరిగింది

రిజర్వు పోలీస్ కాల్పుల్లో ఒకని మృతి

మద్రాసు నవంబరు 2

ప్రయాణం చేస్తున్న బొంబాయి - మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌నుంచి ఒక రిజర్వుపోలీసు ఆత్మరక్షణకోసం జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు

ఆర్కోణంవద్ద నేటి మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది

మరణించిన వ్యక్తి దియ్యం కొంగరలాల చేసేవాడని అరోపించబడింది మరణించిన వ్యక్తి కంపార్టుమెంట్‌లోకి దాడిచేసి దోపిడీకి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి ఈ సందర్భంగా కొందరు రిజర్వు పోలీసులు గాయపడ్డారని అధికార సమాచారం తెలిపింది

ఈ సంఘటనవల్ల రైలు ప్రయాణానికి 1 గంటన ఆలస్యం జరిగింది

ప్రముఖ వ్యాపారి అరెస్ట్

కలకత్తా నవంబరు 2

అనేక లక్షల రూపాయల మేరకు కస్టమ్స్ డ్యూటీ చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్న ఒక ప్రముఖ వ్యాపారిని నేడిక్కడ అంతరంగిక భద్రతాచట్టంక్రింద అరెస్ట్ చేశారు.

దలైలామా చర్చలు

న్యూఢిల్లీ నవంబరు 3

దలైలామా నేడు కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని తన్నులు జరిపారు

జయప్రకాశ్ ఎత్తును చిత్తు చేయండి

ప్రజాస్వామ్య పరిరక్షణ బహిరంగసభలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ నాయకుల పిలుపు

పాట్నా, నవంబరు 3

ఓటు హక్కును లాక్కొని ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయటానికి శ్రీజయప్రకాశ్ నారాయణ్ వేసిన ఎత్తును చిత్తు చేయాలని నేడు పాట్నాలో జరిగిన బహిరంగసభలో కమ్యూనిస్టు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమానికి ప్రతిస్పందనగా ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా నేడు ప్రారంభించాయి

బహిరంగసభకు ముందు జరిగిన ప్రదర్శనకు కేంద్ర సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దర్శనసింగ్, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఉదుపాలన్ మిశ్రా నాయకత్వం వహించారు

ప్రదర్శన అనంతరం జరిగిన సభలో ఉభయ పార్టీల నాయకులతోపాటు పైయిద్దరు కూడా ప్రసంగించారు.

బీహార్ వుద్యోగుల ఆందోళన విరమణ

పాట్నా, నవంబరు 2

తమ డిమాండ్లు కొన్నిటని అమోదిస్తూ మిగిలినడిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం యిచ్చిన హామీ దృష్ట్యా రెండు రోజుల నుండి పాగిస్తున్న నిరాహారదీక్షమేరకు పని ఉద్యమాన్ని బీహార్ ప్రభుత్వోద్యోగులు విరమించారు

ఉద్యోగుల అసోసియేషన్ నేటి ఉదయం అత్యవసర సమావేశం జరిపి పై నిర్ణయం తీసుకున్నది

జయప్రకాశ్ పట్ల ప్రధాని వైఖరికి మంత్రివర్గ అమోదం

న్యూఢిల్లీ నవంబరు 2

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో తర్చలు జరిగిన సందర్భంగా ప్రధాని శ్రీమతి గాంధీ అనుసరించిన పైవరి కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్లు తెలియవచ్చింది

శ్రీ జయప్రకాశ్ 90 నిముషాలపాటు జరిగిన తర్చలను ప్రధాని శ్రీమతి గాంధీ, వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగజీవన్ రామ్‌లు మంత్రివర్గ సభ్యులకు వివరించారు.

చలనచిత్ర పంపిణీ వ్యవస్థ స్వాధీనం

న్యూఢిల్లీ నవంబరు 2

దేశంలో చలనచిత్రాల పంపిణీని స్వాధీన పరచుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది త్వరలో ఢిల్లీలో చలనచిత్ర పంపిణీస్వాధీనం ద్వారా యీ కార్యక్రమం ప్రారంభ మవుతుంది

గుత్త ధనాన్ని అదుపుచేయటానికి ఈ రంగాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది చలనచిత్ర పంపిణీదారులు పెద్ద మొత్తంలో గుత్త ధనాన్ని చిత్ర నిర్మాతలకు అందజేస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నది

చలనచిత్రాల పంపిణీకి కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ తరఫున ఏర్పడ అభివృద్ధి కార్పొరేషన్‌ను నిర్వహించవలసిందిగా ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది

విదేశీ చిత్రాల దిగుమతి, దేశీయ చిత్రాలపంపిణీని ఈ సంస్థ నిర్వహిస్తుంది

రిజర్వు పోలీస్ అధిక వేతనాలవారికి అంతరాష్ట్ర అడ్డంకు లుండరాదు

న్యూఢిల్లీ, నవంబరు 3

రు 500 అంతకు మించిన వేతనంగల ఉద్యోగులకు అంతరాష్ట్ర ప్రతిబంధకాలు తొలగించాలని ప్రణాళికాసంఘం నియమించిన ఉన్నతాధికార సంఘం సూచించింది.

"అగడ్తలో పుట్టినవారికే ఉద్యోగాలు" అనే విధానాన్ని కొన్ని రాష్ట్రాలు కఠినంగా అమలుచేయడంవల్ల తీవ్ర ఆందోళన వెలబుచ్చింది 'ఉపాధి మనుష్య హక్కు'పై ఈ సంఘటనలన్ని పాశవిక బర్బరం ఒక విచిత్ర రూపాందించింది. అధిక ఉత్పాదనకు జాతీయ సమగ్రతకు పై విధానం కోడ్పడలేదని ఆ నివేదిక తెలిపింది

స్థానికులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇచ్చేటందుకు రాష్ట్రాలు ప్రభుత్వాలకు చేలాయించే కోటా విస్తృత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలని తెలిపింది రాష్ట్రాలు, కంపెనీలకంటే పాంతీక తరగతులవారు ఎవరు రాష్ట్రాలకు వెళ్ళేందుకు తొలగా ప్రతిబంధకాలున్నాయి రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని అనుసరించే కి పద్దేన రిజర్వేషన్ మొదలే ధానంలోనే అంశాలున్నాయి అని తెల్పింది నివారణను సవరించకపోతే గొప్ప ప్రతిభ కన్నవారుకూడా కృత్రిమంగా రాష్ట్రావధి తులలో మిగిలిపోతారు, పరిణామంగా రాష్ట్రాలు ప్రాంతాల స్థాయిలో మానవ శక్తిలోని అసమానతలు తీవ్రతరమవుతాయి వివిధ రాష్ట్రాలకు పాంతీక తరగతులవారిని పంపడానికి ప్రతిబంధకాలు అంతరాష్ట్రపరమైన కార్యక్రమాలు అమలు దెబ్బతింటుంది

పేకరణ ధరలో ద్వంద్వ పద్ధతి

తమిళనాడులో

న్యూఢిల్లీ, నవంబరు 3

తమిళనాడు ప్రభుత్వం అతి త్వరలో ధాన్య సేకరణ ధరకు సంబంధించి ద్వంద్వ పద్ధతిని ప్రవేశపెడుతోన్నది

తమిళనాడుమహార పరిశ్రమలమంత్రులు మొన్న యిక్కడ కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో ఆ విషయమై చర్చలు జరిపారు

ద్వంద్వ ధరవిధానంలో ఉత్పత్తిదార్లపై నిర్బంధ లేవీ విధిస్తారు ఈ ఉత్పత్తిదార్లు ధాన్యానికి కేంద్రం నిర్ణయించిన ధరలు పెట్టిస్తారు

నిర్బంధ లేవీ పెట్టించిన అనంతరం ఉత్పత్తిదార్లు మిగిలిన అదనపు ధాన్యాలను రాష్ట్రం నిర్ణయించిన పేకరణ ధరకు అమ్ముకోవచ్చు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య పేకరణ ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

కేంద్రం:- ముతకధాన్యం క్వింటాలు రు 74 నాణ్యమైన ధాన్యం రు 78, మరీ నాణ్యమైన ధాన్యం రు 83

రాష్ట్రం:- ముతక రు. 86, నాణ్యం రు 90 మరీ నాణ్యం రు 95

పట్టాలు తప్పిన గూడ్సు వ్యాగన్లు

తిరుచునాపల్లి, నవంబరు 3

తిరుచునాపల్లి రైల్వే డివిజన్‌లో గత సాయంత్రం ఒక గూడ్సు బండికి చెందిన 8 వ్యాగన్లు పట్టాలు తప్పాయి

ఏ మేరకు నష్టం సంభవించిందో యింకా వివరాలు తెలియాలేదు

ఒక ప్రత్యేక రైలును అత్యవసరంగా అక్కడికి పంపించారు

రు. 10 లక్షల ఆహార ధాన్యాల స్వాధీనం

బొగ్గారోలో

దన్‌బాద్ నవంబరు 2

బొగ్గారోలోని కాల్వార్ బోకు మార్కెట్‌లోని గోడౌన్‌ల నుంచి గత 6 రోజులలో రు 10 లక్షల విలువగల ఆహార ధాన్యాలను పట్టివేశారు

గోడౌన్‌ల నట్టబున్న విత్తాల యజమానులు ఒక్కరుకూడా ఈ విత్తాలు తమవని ముందుకు రాలేదని అధికారవర్గాలు తెలిపాయి ఈ మార్కెట్‌లోని మరో గోడౌన్‌పై అధికారులు దాడిచేసి సబ్సిడీ టార్పిలిన్ దేశ్యాదరీలు అధికారులుస్వాధీనం చేసుకున్నారు

ఈ సందర్భంగా అక్రమ విత్తాలకు పాల్పడ్డారన్న ఆరోపణపై దయాకిప్రసాద్ అన్వార్ అనే లక్షాధికారిని అరెస్టు చేశారు.

విప్లవమంటే విధ్వంస చర్య కాదు : యువకులకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 3

విప్లవమంటే విధ్వంస చర్య కాదు దేశంలో విద్యాబాహ్యక విప్లవం జరగాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడుయిక్కడ యువకులకు విజ్ఞప్తిచేశారు

మహావీర నిర్వాణ 2500 వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీ ప్రదేశ్ ఆనువర్త సమితి ఏర్పాటుచేసిన యువజన సదస్సులో ప్రధాని ప్రసంగించారు

దేశంలో పెల్లుప వచ్చే ప్రతిపారి దుష్ట శక్తులు రంగంలోకి దిగి కాయ వి అనే అన్నారు మహావీరుడు బోధించిన శాంతి సహనాల్ప్రాబం సదమగామనలను అనుసరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

విప్లవమనే పదం యువజనులను అకర్షిస్తుందనీ అయితే ఆ విప్లవం యొక్క స్వరూపాన్ని తెలుసుకొని ప్రవర్తించాలని జాతీయ ఐక్యతకు ఎదురైన సవాలును ఎదుర్కొనాలని ఆమె అన్నారు

వెనుకబడిన వర్గాల వారి ఇళ్ళు దహనం

అగ్రవర్ణాల వారిచే

ఆర్కాట్ నవంబరు 2

మాంబాలోపూర్‌జిల్లా సుందరపూర్ గ్రామంలో గతనెల 30 వ తేదీన వెనుకబడిన తరగతులకు చెందిన 9 ఇళ్ళను అగ్రవర్ణాలవారు తగులబెట్టినట్లు రాష్ట్రాలోఅశాంతి కార్యాలయానికి తంది సమాచారం తెలిపింది

తమ పొలంలో పనిచేయటానికి నిరాకరించిన వ్యక్తి ఇంటికి హిందూ మతానికి చెందినవారు నిప్పంటించారు ఈ మంటలు ఇతర ఇండ్లకు కూడా వ్యాపించాయి

ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు

గ్రామంలో సాయుధ గార్డులను తిరుగుతున్నారు.

8 హత్యలుచేసిన వ్యక్తి అరెస్ట్

హైద్రాబాద్ జిల్లాపోలీసులచే

హైద్రాబాద్, నవంబరు 2

1973 మార్చి నుంచి ఇప్పటివరకు 8 మంది మహిళలను హత్యచేసిన మాదిగ బుచ్చయ్య అనే వ్యక్తిని హైదరాబాద్ జిల్లా పోలీసులు అరెస్టుచేశారు

ఎల్‌కాపాడ్ దౌరూర్, పర్గి ప్రాంతాలలో 8 హత్యలు జరిగినా పోలీసులకు ఎటువంటి ఆచూకీ తెలియలేదని అరెస్టు వార్తను చెప్తూ డిప్యూటి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (హైదరాబాద్ రేంజ్) శ్రీ పి వి రంగయ్యనాయుడు వివరించారు

పర్గి తాలూకా కాగదిపింగపూర్ గ్రామానికి చెందిన బుచ్చయ్యను 8 వ హత్యకు ప్రయత్నించిన అనంతరం పట్టివేయటం జరిగిందన్నారు

ఒంటరిగావున్న 60 80 సంవత్సరాల వృద్ధ మహిళలనే ఇతను హత్యచేస్తూ వచ్చాడు హత్యచేసిన అనంతరం వారివద్ద గల బంగారు, వెండి ఆభరణాలను ఇతను తీసుకవెళుతుండేవాడు ఒక్కటి మినహా మిగిలిన అన్ని హత్యల అనంతరం రు 100 లోపు విలువగల ఆభరణాలనే ఇతను తీసుకవెళ్ళాడు

1973 మార్చిలో ఈ హత్యాకాండ ప్రారంభమైంది గతడిసెంబర్ జాతీయ నేరపరిశోధక సంస్థ 6 హత్యలు చేశాడు తరువాత పోలీసులు గట్టివిహా వుండాడు అయినా అల్లి పెట్టెందుకు మాసాల మధ్య మళ్ళీ 2 హత్యలు చేశాడు

8 వ ప్రయత్నంలో అతని స్వగ్రామానికి చెందిన మహిళనే హత్యచేసేందుకు ప్రయత్నించాడు అయితే అమె మరణించలేదు తనను హత్యచేయటానికి ప్రయత్నించిన వ్యక్తి బుచ్చయ్య అని అమె చెప్పిందని అని శ్రీ రంగయ్య నాయుడు తెలిపారు.

విశాఖ పోర్టుట్రస్టు భవనాల, స్థలాల ఆదాయంపై పన్ను

గవర్నర్‌చే ఆర్డినెన్సుజారీ

హైద్రాబాద్, నవంబరు 3

విశాఖపట్నం పోర్టుట్రస్టు క్రింద వున్న భవనాలు, స్థలాలు పన్ను విధించే అధికారాన్ని కలుగచేస్తూ 1963 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టాన్ని సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కందూభాయిదేశాయి ఆర్డినెన్సును జారీ చేశారు

అసాధారణ గజెట్‌లో ప్రకటించిన ఈ ఆర్డినెన్సు 1974 ఏప్రిల్ నుండి అమలులోకి వస్తుంది

విశాఖపట్నం పోర్టుట్రస్టులకు చెందిన భవనాలు, స్థలాలమీద అంతకుముందు సంవత్సరంలోవచ్చిన మొత్తం ఆదాయంపై 6 నెలకు 1 శాతం చొప్పున పన్ను విధించ బడుతుందని ఆర్డినెన్సులో తెలుపబడింది.

రేడియోలో చలనచిత్రాల సమీక్ష

విజయవాడ, నవంబరు 3

ఆకాశవాణి విజయవాడ కేంద్రం విడుదలైన తెలుగు చిత్రాలపై చిత్ర సమీక్ష అనే కొత్త కార్యక్రమాన్ని ఈ నెలనుంచి ప్రారంభిస్తున్నది ఈ కార్యక్రమం ప్రతినెలా మొదటి మూడవ ఆదివారాలలో రాత్రి 9గం 15 ని కు ప్రసారం అవుతుంది

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు మహాసభ

సత్తెనపల్లిలో ఈనెల 16,17 18తేదీలలో

సత్తెనపల్లి నవంబరు 1

సత్తెనపల్లిలో నవంబరు 16 17 18 వ తేదీలలో జరుగనున్నదని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ మహాసభలను జయప్రదం చేయటానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి.

గుంటూరు జిల్లా లారీ ఓనర్స్ సమావేశం

గుంటూరు నవంబరు 3

డీజిల్ ఆయిల్, టైర్లు, ఛాసెస్ ధరలు పెరిగినందున కొంతకాలం రేట్లు పెంచవలసి చేసుకొనుటకు నేటి సాయంత్రం రాంబర్ అసోసియేషన్‌లో గుంటూరుజిల్లా లారీఓనర్స్ అసోసియేషన్ స్వగత సమావేశం శ్రీ రావూరి చుబ్బయ్యనాయుడు అధ్యక్షతన జరిగింది

ప్రధాన కార్యదర్శి శ్రీ యంగంపెట్టి కంటయ్య సిరిగిన వరలకూలంగా కొందరు ఆపరేటర్లు లారీలు త్రిప్పుట నిలిపారని అన్నారు

శీయుతులు ఎమ్ సుబ్బారావు కొక్కిలేశ్వరరావు అయ్యన్నచౌదరి వరప్రసాద్ ఎన్వీ నాగిరెడ్డి రామకృష్ణ అల్లాబక్స్ ప్రభృతులు ప్రసంగించారు

లారీయజమానులు నిర్ణయించుకుంటుంటే 80 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు

లారీడ్రైవరు క్లీనర్లకు రాష్ట్రప్రభుత్వ వేతన సవరణ కూడిన ప్రకారంగా వేతనములు అమలుపరచాలని తీర్మానించారు.

చీరాల సహకార నూలుడిపో మేనేజరు అవినీతి చర్యలు

సమగ్ర విచారణకు ప్రకాశంజిల్లా చేనేత సహకార సంఘం కార్యదర్శి డిమాండ్

చీరాల, నవంబరు 3

చీరాల సహకార నూలు డిపో మేనేజరు అవినీతి తర్యలపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని ప్రకాశంజిల్లా చేనేత సంఘం కార్యదర్శి శ్రీ కె గోపీనాథం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

ప్రకటనలో యింకా క్రింది విధంగా వుంది

ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం చీరాల నూలు డిపోలో అనేక అవినీతికర తర్యలు జరుగుతున్నట్లు శ్రీ ప్రగడ కోటయ్య అనేకమంది కొందరు పై అధికార్లకు ఫిటిషన్లు పెట్టారు దానిపై ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసరుచేత అధికారుల విచారణ జరిపించారు

పని చేయక మానుకుని ఉన్న ప్రొడక్షన్ సహాయకుల పేర నూలు బిల్లులు బ్రాంచి వున్నట్లు విచారణలో తేలింది. అయినప్పటికి ఆ డిపో మేనేజరుపై యింతవరకు ఎలాంటి తర్య తీసుకోలేదు సరికదా విచారణ జరిపి రిపోర్టు పంపిన అతడిని ట్రాన్స్‌ఫర్ చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియచున్నది.

దీనివలంటకి నరసరావుపేట డిపో మేనేజరు శ్రీ ప్రగడ కోటయ్య సహకరించడం కారణం ఈ విధముగా సహకారశాఖలో జరుగుతున్న అక్రమాలను కప్పిపుచ్చుటకు ముఖ్య నాయకులే ప్రయత్నించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు

ఇంతకుముందు ఇక్కడే పనిచేస్తూ ఆ పోస్టు డిపోలో కూడా పేరుకు పేరు అక్రమాలు జరిగిన సంగతి అందరికీ తెలిసిందే అందువల్ల వెంటనే నరసరావుపేట డిపో కార్యకలాపాలన్నింటిని (గత పది సంవత్సరములుగా పాగిన) సహకార శాఖ వారిచేత పూర్తి దర్యాప్తు జరిపించి దాన్యులందరిపై తగు తర్యలు ప్రభుత్వం తీసుకోగలదని ఆశిస్తున్నాను లేకపోయిన సహకార రంగంపై ప్రజలలో అనమ్మకం ఏర్పడగలదు అందుకు ప్రభుత్వమువారే బాధ్యత వహించవలసి వుంటుంది

విశాఖ క్రింద యిద్దరు వ్యక్తుల నిర్బంధం

హైద్రాబాద్ నవంబర్ 2

విశాఖపట్నానికి చెందిన మహమ్మద్ నుల్‌బూర్‌ను విశాఖపట్నం జిల్లా, కోటగిరి తాలూకా కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ తులసిరావును జిల్లాకలెక్టర్ ఉత్తర్వులమేరకు మీసా క్రింద అరెస్టు చేశారు

ఆ ఇద్దరు వ్యక్తులు విశాఖపట్నం జిల్లా సుందరపోలాన్ట్రాక్టు వియ్యర్ డొంగరబాణా పేస్తున్నట్లు అరోపించబడింది

అరెస్టుచేసి వారిని హైద్రాబాద్ సెంట్రల్ జైలులో అక్టోబర్ 30 వ తేదీన నిర్బంధించారు.

విశాఖ క్రింద "కేవలి ఉదయం"

నీరపాడికవద్ద కమ్యూనిస్టు రేలు ఉత్తమ బహుమతులు పన్నాలు

విశాఖపట్నం సాహితీ సాంస్కృతిక సంస్థ (విశాఖం) నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కథల పోటీలో యువ కవులు శ్రీ అప్పన్నదీపక్ శ్రీ నీరపాణికి ఉత్తమబహుమతులు లభించాయి

ఈపోటీలకు మొత్తం 411 కథలు వచ్చినట్లు పాలొన్నవారందరికీ విశాఖం కార్యదర్శి శ్రీ కాతిరాజు కృతజ్ఞతలు తెలిపారు

అప్పన్నదీపక్ కథ "కేవలి ఉదయం" నీరపాడికవద్ద కమ్యూనిస్టు రేలు ఉత్తమ బహుమతులు పన్నాలు

బుద్ధుని జన్మస్థలంపై వివాదం

న్యూఢిల్లీ, నవంబరు 3

స్థానిక విజ్ఞానభవన్‌లో జరుగుతున్న తృతీయ ఆసియా బౌద్ధ మహాసభలో బుద్ధుని జన్మస్థలంపై వివాదం ఏర్పడింది

బుద్ధుడు వారణాసిలో ధర్మచారణమును నేపాల్ ప్రకటించి ఒకటు పరచాలు చేశారు. నేపాల్ బౌద్ధ పెరిషత్ అధ్యక్షుడు ఈ

సాగర్ హైలెవెల్ కాల్వ త్రవ్వకానికి ఆందోళన

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమకాల్వ ద్వారా తెలంగాణా ప్రాంతానికి నిర్మించిన ఆయకట్టు మొత్తం సాగు కాకపోగా కనీసం కడుపునిండేటంతైన నల్లగొండ జిల్లా అభివృద్ధి కానందుకే దేవరకొండ తాలూకా పుటంగండిపట్ల హైలెవల్ కాల్వ త్రవ్వకం ద్వారా సుమారు 3 లక్షల ఎకరాలకు సాగు అవుతుందని ప్రభుత్వం ఈ కాల్వ త్రవ్వకం పనిని వెంటనే చేపట్టుమని నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ పిలుపు నిచ్చింది. నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభ అక్టోబర్ 26 29 30 తేదీల్లో జరపనగిరి పట్టణంలో శ్రీ నిమ్మల రామారావునగర్‌లో జరిగింది.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి రాజీయ నిర్మాణ కార్యకలాపాలను గురించి రిపోర్టు యిచ్చారు.

నడికూడి నీటిసరాగర్ హైలెవెల్ కాల్వ త్రవ్వకం నిర్మాణం ప్రారంభించాలని, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తక్కువ తిరుగోలాలని, భూ సంస్కరణల చట్టం అమలుజరపని భూస్వాముల మిగుల భూములను పేదలకు పంచాలని, కాస్కం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని, కాస్కం తెలిమంతి కైతుకు మినహాయించాలని, వ్యవసాయ కార్మికుల వేతనాలను పెంచాలని, మిర్యాలగూడెం తాలూకాలో విసెంబర్ పరిశ్రమ, జిల్లాలో వేద నిత్తరాల ఆధారంగా అయిల్, నల్ల ప్యాక్టరీలు నెలకొల్పాలని, నిత్య జీవితానవర వస్తువుల ధరలను తగ్గించాలని తీర్మానాలు చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది.

మహాసభలో రాష్ట్రనాయకులు శ్రీ అడిప్ల అప్పిరెడ్డి, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్‌గౌడ్, ఉపాధ్యక్ష నాయకులు శ్రీ సుధాకరరెడ్డి సందేశాలు యిచ్చారు

88 మంది సభ్యులతో జిల్లా కమ్యూనిస్టు సమితి ఎన్నికైంది కార్యదర్శిగా శ్రీ కె రామచంద్రారెడ్డి, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు వి రామకర్మ ఎం వీరంతా మయ్య మరో 12 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ తమ్మారెడ్డి డిమాండ్

దేశాభాయి ధర్మాభాయి భూములను కూడా భూగరిష్టపరిమితిలోకి తెచ్చి ప్రజాస్వామిక పద్ధతి ద్వారా భూ సంస్కరణల అక్రమాలను పెంచనే భూసుకోవాలని మహాసభముగింపు సందర్భంగా జరిగినబహిరంగసభలో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీతమ్మారెడ్డి నల్లగొండజిల్లా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ పిలుపు నల్గొండజిల్లా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ నల్గొండలో ప్రదర్శనతో ప్రారంభమయింది. నల్గొండ జిల్లా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ ప్రదర్శనతో ప్రారంభమయింది. ఈ ప్రదర్శనను కామ్రేడ్ రాజారావు జెండా ఊపి ప్రారంభించారు. ప్రదర్శనలో పాల్గొన్న వారిని ఉద్దేశించి కామ్రేడ్ రాజారావు మాట్లాడుతూ భూసంస్కరణల చట్టాన్ని అమలుజరక దాదాపు ముప్పయిమంది భూస్వాములు ప్రభుత్వ చట్టాలు చేసలం కాగితాలపైనే వుండిపోవటమన్నారని శ్రీ తమ్మారెడ్డి నిమర్శించారు.

దేవాదాయ ధర్మాదాయ భూములను భూరిపై పరిమితితో జేస్తాలని, భూస్వాములుగా మారిన దేవుళ్ళ క్రింద 4 లక్షల 60 వేల ఎకరాలు రాష్ట్రం మొత్తంమీద వుందని అయన తెలిపారు

భూసంస్కరణల చట్టాన్ని అమలుచేయడానికి అధికారులతో, జిల్లాలో కమిటీలు వేస్తున్నారు వీరు భూస్వాముల ప్రక్కన కాకుండా పేదవారి ప్రక్కన వుంటారని అనడం సత్యదూరం నిజంగా ఈ ప్రభుత్వం పేదవారికి సహాయం చేయాలని వుంటే, ప్రజా కమిటీలను నియామకం చేయాలని శ్రీ తమ్మారెడ్డి చెప్పారు

దేశం నేడు ఎదుర్కొంటున్న ఆర్థిక దుస్థితికి ప్రధాన కారణం కేంద్రంలో కూర్చున్న అందిరాగాంధీ ప్రభుత్వమని అయన నిమర్శించారు

మితకాత అభివృద్ధి నిరోధకం ఎత్తు గడలను, అణుప్రకాశ ఉత్పత్తిని ప్రస్తావిస్తూ ఊడిపోయిన నాగబుసుకులను తన వెంట పెట్టుకొని నిల్లవల పేరుతో నిల్లవల ప్రతిపాదికాలకి నా తిగడుతున్నారని అన్నారు.

రాజబహదూర్ గౌడ్

రాష్ట్రకమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ దమ్ముకారత పాలుకో నిలిపివేసిన నడికూడి నీటిసరగర్ హైలెవెల్ మార్గం నత్వరనిర్మాణానికి నల్లగొండమీద ప్రేమవుంటే మంత్రి శ్రీ పుచుకొత్తి జనుపరెడ్డి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు

ఇటీవల జనసంఘం నాయకులు శ్రీ జాజ్ పాయ్ తువనగిరిలో చేసిన కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాద ప్రసంగానికి జవాబు చెబుతూ పేదప్రజలకు నిజంగా సహాయం చేయాలని వుంటే జనసంఘం జహీరాదాన్యాల దోకు వ్యాపారం జాతీయం జేయమని డిమాండు జేస్తుందా అని ప్రశ్నించారు

జనసంఘం పేరుపేరిత సంఘంకాని అది ధనికుల జన సంఘం అని అయన విమర్శించారు

కమ్యూనిస్టులపేరుతో మార్క్సిస్టులనుని, విప్లవకారులమని ప్రకటించుకుంటూ విప్లవం కారకు దత్యతకాదు, విప్లవం కారకు దిరిగే వారి ప్రధాన కర్తవ్యంగా మారిందని శ్రీ గౌడ్ విమర్శించారు

కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాని నారాయణరెడ్డి కూడా ప్రసంగించారు.

బహిరంగసభకు శ్రీ ముత్యం ప్రకాశరావు అధ్యక్షత వహించారు

అంతకుముందు 3 వేల మందితో నల్లగొండలో జరేగింపు జరిగింది

పరాంతరం ప్రజా నాట్యమండలి హైదరాబాద్ కాళ జానపద సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి

దేవరకొండ తాలూకా

నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ పోలవల్లి గన్నెర్లపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అమరవీరి ఆవరణలో రాములు నగర్‌లో అక్టోబరు 16 17 తేదీలలో జరిగింది

80 గ్రామాలనుండి 350 మంది ప్రతినిధులు సోదర ప్రతినిధులుగా జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి అమరవీరులకు నివాళులు అర్పించి సభను శ్రీయుతులు వి కృష్ణమూర్తి, నిహెచ్ నర్సింహ, ఎ గోపాలు అధ్యక్షవర్గంగా స్వీకరించారు

శ్రీయుతులు కె రామచంద్రారెడ్డి, ఎం. నరసింహయ్య, వి రామకర్మ, నల్లా నర్సయ్య రెడ్డి, పి చెన్నారెడ్డి సందేశాలిచ్చారు

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి నారాయణరావు ప్రవేశపెట్టిన కార్యకలాపాల నివేదికను చర్చించి ఆమోదించారు తర్వాతలో 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు

51 మందితో తాలూకా కమ్యూనిస్టు సమితిని, శ్రీ వి నారాయణరావు కార్యదర్శిగా, శ్రీ టి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా 14 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

ఈ తాలూకాలో ఊరు పరిపరి పరిశ్రమలలో కర్రాలు పరిశ్రమ పునరుద్ధరణకు దిక్కు తున్నందున కర్రు రెమిడీస్ యిస్తాలని మెనవల్లి వారుపై ప్రిడ్డిని వెంటనే మంజూరు చేయాలని, దేవరకొండలో డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని, అడుదాల హైస్కూల్ కట్టాలని, భూస్వాములు పోలీసులు మిలాఖతై హరిజన తదితర పేదలకు ఇచ్చిన భూములపై చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానాలు చేయాలన్నారు

17 వ తేదీ రాత్రి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పి. అప్పిరెడ్డి అధ్యక్షతన జరిగినసభ జరిగింది. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు శ్రీ మోటూరి నరసింహయ్య, దేవరకొండ సమితి అధ్యక్షులు శ్రీ నల్లా నర్సయ్యరెడ్డి, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి, కానన సభ్యులు శ్రీ వి రామకర్మ, తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వి. నారాయణరావు ప్రసంగించారు. సభకు ఎరికల గ్రామాలనుండి 5 వేలమంది ప్రజలు హాజరయ్యారు సభానంతరం బొంగుగూడ దళంవారిచే బుర్రకథ, సాంస్కృతిక ప్రదర్శన నివ్వబడ్డాయి

ఉయ్యూరు గన్నవరం బ్లాకుల పార్టీ కార్యదర్శులు శ్రీయుతులు ఏ నరసమూర్తి కృష్ణమూర్తి, గొంది వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన నివేదికలపై జరిగిన చర్చ అనంతరం 36 మంది పాల్గొన్నారు మార్క్సిస్టు పార్టీకి రాజీనామా యిచ్చి, తిరిగి మాతృసంస్థలో చేరిన సభ్యులు మార్క్సిస్టు పార్టీ అవకాశవాద రాజకీయాలను మహాసభలో విశదంగా వివరించారు తర్వాత ఆనంతరం నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి,

జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ కె ఎస్ ఆర్ ఆంజనేయులు జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ కె అచ్యుతరామయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బొప్పన దేవసుందరం సందేశాలిచ్చారు

మహాసభ 29 మందితో తాలూకా పార్టీ నూతన సమితిని, శ్రీ గొంది వెంకటేశ్వరరావును కార్యదర్శిగా శ్రీయుతులు పి కృష్ణమూర్తి వై నాగేశ్వరరావును సహాయ కార్యదర్శులుగా మరో 5 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నది

చెరుకు ధర అన్నుకు కనీసం రు 170 వుండాలని గన్నవరం పుట్టగుంట రోడ్డుకు అర్ అండ్ బి వారు స్వాధీనం చేసుకొని వెంటనే మరమ్మతు చేయాలని, గుండు ఎల్లి బంకింగ్ స్కీమ్‌ను విస్తృత పరచి, బ్రహ్మలింగం, పగ్గూరు అమ్మని చెరువులకు వెంటనే నీరు వచ్చేలా చేయాలని, భూదాన స్కరణలు వెంటనే అమలు జరపాలని నివిధ రాజకీయ పార్టీలతో కూడిన ప్రజా సంఘాలను ఏర్పరచాలని, నిరుద్యోగ సాగు దార్లకు వెంటనే పట్టాలివ్వాలని కోరుతూ మహాసభ తీర్మానాలు చేసింది

మహాసభ అనంతరం 500 మందితో ఊరేగింపు జరిగింది

పొద్దుటూరు తాలూకా

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ అక్టోబరు 27 వ తేదీన తల్లం వీరయ్య స్మారక హాల్లో జరిగింది అధ్యక్ష వర్గంగా శ్రీయుతులు అనపేటి కృష్ణమూర్తి వల్లపల్ల పద్దిలేటి విద్యార్థి నాయకులు బి వీరారెడ్డి వ్యవహరించారు

జిల్లావిద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి వీరారెడ్డి ఎర్రతొలా ప్రతిష్ఠాపన గావించారు తాలూకాలో 10 గ్రామాలకు పట్టణంలోని 10 గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 60 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు

గతదిన కూడా ఎంతత్వరితాలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యకలాపాల రిపోర్టును కార్యదర్శి శ్రీ పై పక్కిరారెడ్డి ప్రవేశపెట్టారు చర్చలో పాల్గొన్నారు యల్లా సుబ్బరాయుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు తాలూకాలోని పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచటం చేయగోరతగిన అవసరాన్ని జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె వెంకట్రాయుడు రెడ్డి వివరించినారు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డి అంతర్జాతీయ జాతీయ రాజకీయాంశాలపై రిపోర్టు యిచ్చారు

పైలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు నష్టం నిర్మాణమై నిర్ణయించి నిరసిస్తూ అదనపు నిధులను కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానించ బడింది

కుందునదికి అల్లూరుపల్లెదగ్గర, పెన్నానదికి పోట్లదుర్తి దగ్గర ఎక్కా బ్రిడ్జీలు నిర్మించాలని మరూరు కాలువకు లోతు పెరుగు చేయించాలని కొర్రపాడు దగ్గర నల్లవంకకు అడ్డంగా వంకెనను నిర్మించాలని ప్రొద్దుటూరు పట్టణంలోని తక్కువ జనాభాయుండేచోట ముస్లిం మత్స్యకారులకు ఇళ్ళస్థలాలు కేటాయించాలని తీర్మానాలు చేసి నిర్ణయించారు

రామచంద్రపురం

పట్టణ మహాసభ

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభ శ్రీ కోన జుర్తి సత్యనారాయణ అధ్యక్షతన అక్టోబరు 18 న జరిగింది

పట్టణపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ అప్పలాచారి ప్రవేశపెట్టిన కార్యకలాపాల నివేదికను చర్చించి ఆమోదించారు

రామచంద్రపురం తాలూకా మొత్తం మీద పనవరకారకోటా పెంచాలని, పట్టణంలో ప్రతి కార్డుకు 2 కిలోకు తక్కువ కాకుండా యివ్వాలని కిరసనాయిల్ ప్రతికార్డుమీద 3 లీటర్లు సప్లయి చేయాలని, రైలు గట్టు మీద యిళ్ళు కట్టుకున్న వారికి వెంటనే పట్టాలు యివ్వాలని ప్రభుత్వం ద్వారా పంపిణీచేసి అట్టలుకూడా కార్డు పద్ధతిమీద పంచాలని మహాసభ కోరింది

అనంతరం శ్రీ గంటేటి పైదాసాను కార్యదర్శిగా, శ్రీ కోనజుర్తి అప్పలాచారి సహాయ కార్యదర్శిగా 7 గురితో కమిటీ ఎన్నికైంది

హ్యాద్రోగులకు పెన్షిది

గుర్గిలం మొక్క

నూర్దిల్లి పరకంటక 1

హ్యాద్రోగుల బాధలతో వుండే కొలిస్టరాల్ స్థాయిని తగ్గించేందుకు గుర్గిలం మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది

ప్రొఫెసర్ ఎమ్ ఎమ్ ఎస్ అహూజా డాక్టర్ యస్ పి సుబ్బరాజు ఇంకా కొంత మంది భారత వైద్యశాస్త్ర సంస్థలో గత ఆరు సంవత్సరాలుగా జంతువుల మీద మనుషుల పైన మైమొక్కనుపయోగించి పరిశోధనలు జరిపి విజయం సాధించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫైర్ సర్వీస్ డిపార్టుమెంటు

వేలము నోటీసు

ఈ క్రింద సుదర్శనంచేయబడిన ఫైర్ సర్వీసు కాలాకా కంటెమున్న అట్లు తూర్పు మండలము రీజనల్ ఫైర్ ఆఫీసరు వారినే అటూ ప్రదేశములందు అటూ రేటులో బహిరంగముగా వేలము చేయబడును

క్రమ సంఖ్య	అట్ల వివరము	వేలము వేలము ప్రదేశము	వేలము చేయు తేది, కాలము
1	అంబులెన్స్ PPP 137	విజయవాడ ఫైర్ స్టేషన్	19-11-74 11 గంటలకు
2	అంబులెన్స్ APK 280		
3	ఫైర్ ఇంజన్ APW 1470	రాజమండ్రి ఫైర్‌స్టేషన్	20-11-74 11 గంటలకు
4	అంబులెన్స్ APP 129		
5.	ఫైర్ వంపు APK 3315		
6.	ఫైర్ ఇంజన్ APP 130	పిఠాపురము ఫైర్ స్టేషన్	27-11-74 11 గంటలకు
7	ఫైర్ వంపు APP 132		
8	అంబులెన్స్ APV 309	విశాఖపట్నం ఫైర్‌స్టేషన్	5-12-74 11 గంటలకు

వేలము నిబంధనలు

1 వేలములో పాల్గొనదలచినవారు పనకు అట్ల అటూ ప్రదేశములందు ఏరోజైనను చూడవచ్చును.

2 వేలములో పాల్గొనదలచినవారు వేలము ప్రారంభించే లోపు రీజనల్ ఫైర్ ఆఫీసరువారిదగ్గర రు 500 లు ఎర్నెస్టుమనీగ్రింద డిపాజిట్ చేయవలెను. అట్లు చేయని వారు వేలములో పాల్గొనుటకు అట్లు అనారు వేలములో గెలవనివారికి ఈ డిపాజిట్ వేలం పూర్తికాగానే వాపసు చేయబడును

3. వేలములో గెలిచినవారు వెంటనే వేలము సొమ్ములో 25% చెల్లించి రసీదు పొందవలెను అట్లు చెల్లించని అట్లను స్వాధీనము చేసికొనవలెను అట్లుచేయని యెడల అంతకు పూర్వము వారు చెల్లించినసొమ్ము మొత్తము వారు పోగొట్టుకొనుటయు, మరియు వారు అట్లను తిరిగి వేలము వేయుటకు తిరిగి వేలము వేయుటవలన గమనించుటకు ఏదైన నష్టము వచ్చిన ఆ నష్టమునకు, మొదట వేలములో గెలిచి సొమ్ము కట్టనివారివద్దనుండి తగుమాట చేయబడును

4 వేలము డైరెక్టరు అన్ ఫైర్ సర్వీసువారి అనుమతికి లోబడి జరుగును.

5 డైరెక్టర్ అన్ ఫైర్ సర్వీసువారి అనుమతిలేని కారణములోనాలోగా వేలములో గెల్చినవారు మిగిలిన సొమ్మును చెల్లించి అట్లను స్వాధీనము చేసికొనవలెను అట్లుచేయని యెడల అంతకు పూర్వము వారు చెల్లించినసొమ్ము మొత్తము వారు పోగొట్టుకొనుటయు, మరియు పనకు అట్లను తిరిగి వేలము వేయుటకు తిరిగి వేలము వేయుటవలన గమనించుటకు ఏదైన నష్టము వచ్చిన ఆ నష్టమునకు, మొదట వేలములో గెలిచి సొమ్ము కట్టనివారివద్దనుండి తగుమాట చేయబడును

6 డైరక్టరువారి అనుమతి లభించనిచో వేలము పాడినవారు చెల్లించిన మొత్తము సొమ్ము వారకు చేయబడును. డైరెక్టరువారి అనుమతి లభించు తరుణ అట్లను వేలము పాడినవారికి స్వాధీనము చేయబడును

7. వేలము పాడిన పనుటకు నుండి అట్లను స్వాధీనము చేయుటకు మధ్య కాలములో అట్లను ఉపగు నష్టములకు డిపార్టుమెంటు బాధ్యత లేదు

8 ఈ విషయములను అవసరమైనపుడు మార్పు చేయుటకు గానీ, అవసరమైన విషయములు చేర్చుటకు గాని మాకు హక్కు గలదు

(సం) డి. నరసింహారావు
రీజనల్ ఫైర్ ఆఫీసరు,
విశాఖపట్టణము.
30-9-74.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956 ప్రకారం స్థాపించబడినది)
డివిజనల్ ఆఫీసు బెంగుళూరు

పై ఆఫీసువారిచే శ్రీ ఎ వసుదేవన్‌గారి జీవితముపై జారీ చేయబడిన పాలసీ నెం 3390021 పోయినదని తెలియ వచ్చినందున ఈరోజునుండి ఒక నెల దినములలోపల మాకు ఏ విధమైనఅభ్యంతరములు రానిచో డూప్లికేటు పాలసీ జారీ చేయబడును

(సం) వి కె శ్రీనివాసన్,
డివిజనల్ మేనేజర్
బెంగుళూరు, ది 4-11-74

టెండరు నోటీసు నెం. 4455M తేది . 21-10-74

1 జి హో ఎస్ ఎస్ 107/7M (తేది 10-7-1967) రిజిస్టర్ కాబడిన కాంట్రాక్టర్లవద్దనుండి ఈ క్రింద పేర్కొనబడిన పనులకు అనంతపూర్ టి వి. టి హెచ్ ఎల్ వి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ 6 12 74 మధ్యాహ్నం 3 గంటలలోగా సీలుచేయబడిన టెండర్లను కోరుతున్నారు

క్రమ సంఖ్య	పని పేరు	ఇ ఎమ్ డి. రూ లలో	టెండరు షెడ్యూలు అరేడు	3 4 జతపరుచు ఏ ఆఫీసర్ పేర జమ చేయాలో వారి పేరు	టెండర్ షెడ్యూళ్ళను అమ్ము తేది	షెడ్యూలు ఇచ్చు తేది	పూర్తి చేయవలసిన కాలం	టెండర్లు అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9
1.	పి హెచ్ 1366 M నుండి 1438 A వరకు కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె ప్రాజెక్టుకు నీరు ప్రవహించే తూములకు కాపీ పద్రేస్ట్ గెట్ల తయారు, నెంబర్లువేయు). పి హెచ్ 1100 M నుండి 1366 M, పి హెచ్ 1438 M నుండి 1678 M తూములను కలుపుతూ ఎత్తైదామ్ నిర్మాణం	రూ 2 00,000/-	రూ 100/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి జల్లు డి. గాజులదిన్నె ప్రాజెక్టు డివిజన్ కర్నూలు	12-11-74	30-11-74	రెండువర్షాల పనిదినములు	తరగతి I
2	గాజులదిన్నె ప్రాజెక్టు KM 6000 నుండి KM 8000 వరకు బండి మెయిన్ కాలువకు ఎత్తైత్రవ్వకపు పని	2,470/-	41-60	డిటో	డిటో	డిటో	18 నెలలు	I, II, III తరగతులు
3	గాజులదిన్నె ప్రాజెక్టు KM6000 నుండి KM 8000 వరకు బండిమెయిన్ కాలువకు ఎత్తైవర్క్ త్రవ్వకం	3,735/-	41-60	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

2. టెండరుదారుగాని, వారి ఏజెంట్లు సమక్షంలో 6-12 74 మధ్యాహ్నం 3 15 గంటలకు టెండర్లు తెరవబడతాయి

3. టెండర్లు పరిశీలన దరఖాస్తు స్వీకారంపాలి వారిని ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్ పి జల్లు డి, టి వి హెచ్ ఎల్ వి సర్కిల్ అనంతపూర్ నుండి పైన పేర్కొనబడిన సమయంలో పొందవచ్చును

4 టెండర్ షెడ్యూళ్ళకై వంపే దరఖాస్తులతోపాటు ఎమ్ రెమిటెన్సెస్-882 పి. జల్లు డి కాస్ రెమిటెన్స్" క్రింద 5 వ కాలంలో పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర జమ చేసిన మొత్తానికి తగిలా ఆధారాలు

5 ఎటువంటి పరిస్థితిలోనూ టెండర్ షెడ్యూలు అరేడు వాపసు ఇవ్వబడదు

6. టెండర్ దారు కోరితే తప్ప టెండర్ డాక్యుమెంటు పోస్టు ద్వారా పంపబడదు దీని కోసం అదనంగా రూ 4 00 టెండర్ షెడ్యూల్ అరేడుతో కలిపి పంపాలి ఈ క్రింది అధికారి ఆ డాక్యుమెంట్లు అందజేయబడునిమిత్తం అభ్యంతరం అందదానికిగాని బాధ్యులుకారు

7 5 వ కాలంలో పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర "రెవిన్యూ డిపాజిట్స్" క్రింద జమ చేసిన ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ మొత్తానికి (ఇ ఎమ్ డి) రైజరీ తరహా టెండర్లతో అత చేయాలి 5 వ కాలంలో పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర డిమాండ్ డ్రాఫ్టును కూడా టెండర్‌తాడు అతవలచవచ్చు

8 టెండర్లతోపాటుగా అవాయవు పన్ను క్లియరెన్స్ సర్టిఫికేట్ ఎంపాలి లేని పక్షంలో అవి తిరస్కరించబడవచ్చును

9 మొత్తంగా గాని కొంతగాని కారణాలు చెప్పకుండా టెండర్లను తిరస్కరించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్ కలిగి ఉన్నారు

10. టెండర్ షెడ్యూళ్ళ దరఖాస్తులో పాటు జి వో ఎమ్. ఎస్, నం 1077 (10 7.1967) క్రింద రిజిస్టర్ అయిన కాంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ ప్రూఫ్ పంపాలి.

(సం) ఎ. ఎమ్. కె లోడి
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. జల్లు డి
టి.వి వి హెచ్ ఎల్ వి సర్కిల్ అనంతపూర్

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డైఫోలాటాన్

'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- తీవ్రసంబంధమై, పొదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే తత్వ గల్గినది
- విస్తృత-చర్య గల్గినది— 1008 పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది
- విత్తనాలపై వేయవచ్చును ఎకరానికి అమ్యే ఖర్చు తగ్గిస్తుంది

వివరాలకు తూర్పింది అడ్రసుకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
పర్చేజింగ్ అండ్ సప్లయిస్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు

RALLIS TATA
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
పర్చేజింగ్ అండ్ సప్లయిస్ డివిజన్,
21, రేవరన్ స్ట్రీట్, బొంబాయి 400 001

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company San Francisco California U S A., for a sulphenimide fungicide

OBM 3132 A TEL

త్వరలో భారత్, బ్రిటిష్ సంయుక్త ఆర్థిక కమిటీ

లండన్ నవంబరు 2

ఈ సంవత్సరం ఆఖరులోగా భారత్ - బ్రిటిష్ సంయుక్త ఆర్థిక కమిటీని ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది

సంయుక్త కమిటీ లక్ష్యాలు, పరిధికి సంబంధించి ఉభయ ప్రభుత్వాలు గత కొద్ది కాలంగా సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి

భారత వాణిజ్యమంత్రి శ్రీ జగజీవన్ రామ్ యిటీవల లండన్ వెళ్ళిన సందర్భంగా జాయింట్ కమిటీ ఏర్పాటును ప్రతిపాదించారు

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శుల పేర్లు నేడే ప్రకటన

బొంబాయి, నవంబరు 1

ఎ. ఐ. సి. సి. సలహాదారు ప్రధాన కార్యదర్శుల పేర్లు ఈ నెల 4 న ప్రకటించడం జరుగుతుందని అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా నిన్న ఇక్కడి వెళ్లడించారు

మహారాష్ట్రకు చెందిన పద్నాలుగుమంది ఒక ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవడం జరగవచ్చునని సూచించారు

వందల సంఖ్యలో పశువుల మృతి

ముకళ్ళా (అస్సామ్) నవంబర్ 2

శరువుకుగురైన కాంరూప్ జిల్లా గ్రామాల్లో నిర్ధారణ కాని ఒక అంటు వ్యాధివల్ల పశువులకు సోకి వందల సంఖ్యలో ఎద్దులు చనిపోయాయి

ఇంతవరకు పశువుల డాక్టర్లు ఆ వ్యాధిని గురించి నిర్ధారణ చేయడంగాని చికిత్స చేయడానికిగాని ఎట్టి చర్యలు తీసుకోలేదని ఆ గ్రామాల పెద్దలు తెలియచేశారు

శ్రీ తిరుమల ఎంటర్ ప్రైసెస్

PHONE 61742

నూతన డిస్ట్రిబ్యూటింగ్ సంస్థ ప్రారంభోత్సవ సందర్భంలో అందరికీ మా శుభాభినందనాలు!

మారాబోవు ఈస్ట్‌మన్ కలర్ చిత్రాలు!

విక్రమ్ జీత్ ఫిలింస్
ప్రతిజ్ఞ
భగ్నేంద్ర, హేమమాలిని, అజిత్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: దులాల్ గుహ

ఫాక్ట్యూక్ ఫిలింస్ ఇంటర్నేషనల్
డార్లింగ్ డార్లింగ్
దేవానంద్, జీనత్ అమన్
సంగీతం: RD బర్మన్
దర్శకత్వం: గోగి ఆనంద్

కేస్కో ఫిలింస్
హరామ్‌ఖోర్
వినోద్ మెహ్రా, రేహానా సుల్తాన్
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: నరేష్ సైగల్

రాజ్ ఫిలింస్
సీదా సాదా
వినోద్ మెహ్రా, రీనా చంపావర్కర్, మెహమూద్
సంగీతం: RD బర్మన్
దర్శకత్వం: పి. రామనాథన్

K.P.K. మూవీస్
చోరీ చోరీ
సంజయ్, హోరాహ రాధా
బిందు మరియు జితేంద్ర, సిమి
శశికపూర్, శత్రుఘ్న సిన్హా
సంగీతం: శంకర్ జైకిషన్

రాజ్ లక్ష్మి ఫిలింస్
ప్రొడక్షన్ నెం 1
దేవానంద్, రేఖా
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
దర్శకత్వం: రాజ్ ఖోస్లా

బుకింగుకు సిద్ధంగా వున్న బ్రహ్మాండమైన ఇంగ్లీషు చిత్రాలు!

కమెండోస్
కాటో నైన్ టెయిల్స్
ది ఫ్రెంచ్ కనెక్షన్
కోర్ట్ స్నెట్
కాంపెనీ రోక్
మిషన్ టు బెర్లిన్
లిటర్ ఆఫ్ రింగో
రెడ్ సన్
ఐ విట్ నెస్

బుకింగుకు సిద్ధంగా వున్న హిందీ చిత్రాలు!...

దో ఫూల్
ఏక్ ముర్గీ ఆస్ మాస్
గులాంబేగం బాద్‌షా
గరమ్ మసాలా
సుభాహో షామ్
మెహబూబాకా మెహందీ
డబుల్ క్రాస్
బ్లాక్ మెయిల్
ఏక్ పహేలీ

BOBBY — SUVARNA

SRI TIRUMALA ENTERPRISES GANDHINAGAR VIJAYAWADA-3

రేడియో

మంగళవారం - నవంబరు 5
శక 1896 కార్తీక 14

హైదరాబాద్ - (ఎ)

40.4 మీ (7140 కి.హె.)

6 00 వందేమాతరం; 6 02 మంగళధ్వని కార్యక్రమ వివరణ; 6 10 భక్తిరంజని; హనుమాన్ చాలీసా రమాపతి అష్టకం అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 7 15 సంగీత శిక్షణ; 7 30 సంగీతసుధ; 7 45 చిత్రసీమ, రాధమ్మపెళ్ళి జయభేరి, పవిత్ర హృదయాలు శారద; 11 45 ఉన్నత పాఠశాలకు సాంఘికశాస్త్రపాఠము 9వతరగతికి; 12 00 కదిరి అర్ రంగన్న, నాదస్వరం; 1 10 చిత్రసీమ తందన, బాలభారతం, అందరూదొంగలే ఆరాధన; 2 10 హైస్కూళ్ళకు ఇంగ్లీషుపాఠము; 6 30 కదిరి అర్ రంగన్న, నాదస్వరం; 7 45 అభిప్రాయ సేకరణ; 8.00 నాటిక; 8 30 కదిరి అర్ రంగన్న నాదస్వరం; 8 45 సంగీత సుధ, భూపాలంగళం సిస్టర్స్; 10 00 ఎస్ వి పార్థసారథి గాత్రం 11 00 ఎస్ రమణి, వేణువు; 12 00 ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (1380 కి.హె.)

6 00 వందేమాతరం; 6.05 భక్తిరంజని; దేవభక్తి గేయం, త్యాగరాజ, రామదాస్ కీర్తనలు, ఆంజనేయ స్తుతి; 7.15 సంగీత శిక్షణ; భక్తి సినిమా గేయాలు, భక్తప్రహ్లాద భక్తపోతన, అందరాముడు; 8 20 చివుకుల శ్రీరామమూర్తి వయోలిన్; 11.45 ఉన్నత పాఠశాలకు (హై రిలే); 12 05 చివుకుల శ్రీరామమూర్తి వయోలిన్ 2.10 హైస్కూళ్ళకు; 7.40 యువవాణి; 8 00 నాటిక (హై రిలే); 8 45 ఉస్తాద్ వజీర్ ఖాన్; 10 00 ఎస్ వి పార్థసారథి గాత్రం; 11.00 ఎస్. రమణి, వేణువు; 12 00 ప్రసార సమాప్తి



మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

హనీబీ బ్రాంది చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి



హనీ బీ బ్రాంది

ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

నవంబరు 15 విడుదల!

నోరులేని మూగజీవి గోమాతలక్ష్మి అద్భుత చర్యలు! తెలుగుసినిమా చరిత్రలో నభూతో, నభవిష్యతే!

మమతా కంబైన్స్

పల్లె పడుచు

నిర్మాత వాణిరాజు ప్రకాశం దర్శకత్వం. కె. సత్యం

సంగీతం ఎస్. రాజేశ్వరరావు రచన బొల్లిముంత శివరామకృష్ణ

భాయి థామస్ డర్శ్ కళాధర్ కాస్ట్యూమ్స్ సుబ్బారావు మేకప్ అప్పారావు నిర్వహణ ఆర్ట్ బాబు ప్రొడక్షన్ కంట్రోలర్ చంద్రమౌళి

వీజీ రైట్స్
కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలు
భానుపిక్చర్స్ (తాడేపల్లిగూడెం)
తూర్పుగోదావరి జిల్లా
శ్రీ వెంకటరమణా పిక్చర్స్
నిడదవోలు రవికృష్ణ ఫిలింస్
ఉత్తరజిల్లా విజయశ్రీ పిక్చర్స్
ఫిమూరు శ్రీ వెంకటరమణా మూవీస్
ఒరిస్సా సత్యా ఫిలింస్
నైజాం ఆంధ్రలోయితరజిల్లాలు
రాజశ్రీ రిలీజ్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్, టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: కె. రామకోటారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ 520004R No. 1138/57.